### గోల్డ్‌మెడల్ ఆనందాన్నిచ్చింది



మా కళాశాలలో నిర్వహించిన జోనల్ మీట్ కొత్త అనుభూతినిచ్చింది. అండర్ 17 విభాగంలో హైజంప్‌లో గోల్డ్‌మెడల్ సాధించడం చాలా ఆనందాన్నిచ్చిం ది.చదువుతో పాటు సీవోఈలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తుండడం సంతోషంగా ఉంది. ఇక్కడ హైజంప్‌లో మెలకువలు నేర్పించారు. రోజూ ప్రాక్టీస్ చేయించారు. రాష్ట్ర స్థాయిలో కూడా రాణిస్తాననే నమ్మకం ఉంది.

**-తుంగపిండి అఖిల్‌రాజ్,పదోతరగతి**

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

# జోనల్ క్రీడల్లో బెల్లంపల్లి సీవోఈ హవా



జోనల్ పోటీల్లో తలపడుతున్న విద్యార్థులు

- చదువులతో పాటు ఆటల్లోనూ సత్తా చాటుతున్న విద్యార్థులు
- గురుకుల విద్యాలయాల స్పోర్ట్స్ మీట్‌లో పతకాల పంట

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 19: తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు క్రీడలకు అధికంగా ప్రాధాన్యతనిస్తున్నది. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రతీ సంవత్సరం గురుకుల విద్యాలయాల్లో స్పోర్ట్స్ మీట్లను నిర్వహిస్తున్నది. జోనల్ ,రాష్ట్ర స్థాయిల్లో సత్తా చాటిన విద్యార్థులను ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనేలా సన్నద్ధం చేస్తున్నది.ఇందులో భాగంగా ఈనెల 13 నుంచి 16 వరకు నాలుగు రోజుల పాటు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో జోనల్ స్థాయి క్రీడా పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. చదువులో ర్యాంకుల పంట పండిస్తూ గురుకులాలకే వన్నె తీసుకువస్తున్న బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ) విద్యార్థులు తమదైన సత్తాచాటి క్రీడల్లోనూ తమదే పై చేయని నిరూపించారు. పతకాలతో జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో బెల్లంపల్లి సీవోఈకి వన్నెతెచ్చారు.

### జోనల్‌మీట్ వల్ల చాలా మంది స్నేహితులు ఏర్పడ్డారు



జోనల్‌మీట్ వల్ల నాకు చాలా మంది స్నేహితులు ఏర్పడ్డారు. అండర్ 19 విభాగంలో షాట్‌పుట్‌త్రో చేశాను. జోనల్ స్థాయిలో రెండవ స్థానం దక్కించుకున్నాను. తప్పకుండా రాష్ట్ర స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధిస్తానన్న నమ్మకం ఉంది. చదువులో ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఈ క్రీడలు చాలా తోడ్పడ్డాయి. మా సీవోఈలో మొదటి సారి జోనల్ మీట్ నిర్వహించడం చాలా ఆనందాన్నిచ్చింది.

**-రాంటెంకి శివ, ఇంటర్ విద్యార్థి**

### అధికారుల మాటలు స్ఫూర్తిదాయకం



జోనల్‌మీట్ సక్సెస్ అయినందుకు సంతోషంగా ఉంది. జోనల్‌మీట్‌ను ప్రారంభించిన సందర్భంలో కలెక్టర్ బదావత్ సంతోష్ సార్ మాటలు ఎన్నటికీ మర్చిపోలేను. క్రీడలు,చదువు సమన్వయం చేసుకున్న వాళ్లు గొప్పగా ఎదుగుతారని అడిషనల్ కలెక్టర్ రాహుల్ సార్ మాటలు బాగా నచ్చాయి. పీడీలు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రౌండ్‌లో పని చేయడం స్ఫూర్తిదాయకంగా ఉంది. వాళ్ల నుంచి నేను చాలా స్ఫూర్తి పొందాను.

**-సుంకుటం వెంకటేశ్వర్లు, ఇంటర్ విద్యార్థి,**

### క్రీడల ద్వారా ఉద్యోగం సాధిస్తా



బెల్లంపల్లిలో జరిగిన జోనల్‌మీట్‌లో నేను ఖోఖో ఆడాను. ఇక్కడ భోజనం చాలా నచ్చింది. రోజు నాన్ వెజ్ పెట్టారు. మమ్మల్ని అథితులుగా చూసుకున్నారు. నేను స్టేట్‌లెవల్‌లో ఇప్పటికి నాలుగు సార్లు ఆడాను. ఈ సారి కూడా స్టేట్‌లెవల్‌లో ఆడతానన్న నమ్మకం ఉంది. ఎస్జీఫ్‌లో కూడా ఖోఖో ఆడాలని ఉంది. ఎప్పటికైనా క్రీడల ద్వారా మంచి ఉద్యోగం సాధిస్తా. నా సాధన కొనసాగిస్తా

**-ఏ.అభినయ్, పెద్దపల్లి**

### అందరి సహకారంతోనే జోనల్ క్రీడలు సక్సెస్



అందరి సహకారంతోనే జోనల్ క్రీడలు సీవోఈలో విజయవంతమయ్యాయి. ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, అధికారులు ఎంతగానో సహకరించారు. ఆర్సీవో ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు అందిస్తూ అందరినీ ముందుకు నడిపారు. మెదటి సారి బెల్లంపల్లి సీవోఈలో జోనల్ మీట్ నిర్వహించడం గొప్ప అనుభూతినిచ్చింది.11 గురుకులాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాలుగు రోజుల పాటు వసతి,భోజన సదుపాయాలు కల్పించడంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలే దు.జోనల్ మీట్ వల్ల మా కళాశాల విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొందారు.

**-ఐనాల సైదులు, బెల్లంపల్లి సీవోఈ ప్రిన్సిపాల్**

## పేకాట స్థావరంపై దాడి

- రూ.2.51లక్షలు, 12 కార్లు, 43 సెల్‌ఫోన్లు స్వాధీనం



పేకాట స్థావరం వద్ద పట్టుబడ్డ కార్లు

చెన్నూర్ టౌన్, అక్టోబర్ 19 : చెన్నూర్ శివారులో పేకాట స్థావరంపై దాడిచేసి 42 మంది పేకాటరాయుళ్లను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూ.2.51లక్షల నగదు, 12 కార్లు, 43 సెల్‌ఫోన్లు, రెండు చార్జింగ్ లైట్లను స్వాధీనం చేసుకున్నారు. చెన్నూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి నది ఒడ్డున గురువారం తెల్లవారుజామున రెండుగంటల సమయంలో పేకాట స్థావరంపై దాడి చేశారు. కొంతమంది వ్యక్తులు పేకాట (అందర్‌బాహర్) అడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో చెన్నూర్ సీఐ ఎస్. వాసుదేవరావు సదరు పేకాట స్థావరంపై దాడిచేశారు. గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండం, బెల్లంపల్లి, మందమర్రి, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన 42 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు చెన్నూర్ పట్టణ సీఐ వాసుదేవరావు తెలిపారు.

# పచ్చి అబద్ధాల పార్టీ కాంగ్రెస్



- లక్సెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య విమర్శ

లక్సెట్టిపేట, అక్టోబర్ 19: కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాల పార్టీ అని మండిపడ్డారు లక్సెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముత్తె సత్తయ్యను 'నమస్తే తెలంగాణ' తో గురువారం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన చే దు అనుభవాలను వివరించారు. 27ఏండ్ల రాజకీయ జీవితంలో తాను అధికార పార్టీలో కేవలం ఐదేళ్లు మాత్రమే పనిచేశానని, మిగిలిన 22 ఏండ్లు ప్రతిపక్షంలో ఉంటూ వివిధ పదవుల్లో కొనసాగుతూ, విజయం సాధించానని చెప్పారు. ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చెప్పేదొకటి.. చేసేదొకటని మండి పడ్డారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు బీసీ అభ్యర్థులకు అవకాశం ఇస్తానని ఉదయ్‌పూర్ బహిరంగ సభలో రాహుల్‌గాంధీ చెప్పిన మాట ఎక్కడుందో చెప్పమన్నారు. మంచిర్యాల నియోజకవర్గం బీసీలకు ఇస్తామని చెప్పి, కేవలం రామగుండంలో మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఇక మంచిర్యాల నియోజకవర్గంలో డీసీసీ నుంచి ఏఐసీసీ, ఎలక్షన్ కమిటీ మెంబర్ అంతా ఒక్క కుటుంబం నుంచి ఉన్నవారే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటే బీసీలకు న్యాయం జరగదని, ప్రేమ్‌సాగర్ రావు అందరినీ తొక్కి పడేస్తున్నారని తెలిపారు. మొన్నటికి మొన్న మంచిర్యాల జడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి ఏకంగా ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరితే తనను కూడా పార్టీ నుంచి తిరిగి పంపించిన ఘనుడు పీఎస్సార్ అని, ఇది ముమ్మాటికీ నిజం అని మండిపడ్డారు. రెండు సార్లు ఓడిపోయిన పీఎస్సార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని, నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే దివాకర్‌రావును కలవాలంటే ఎవరికీ అపాయింట్ అవసరం లేదని పేర్కొనారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. ఎమ్మెల్యే దివాకర్ రావు గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. వచ్చే నాలుగు రోజుల్లో కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరికలు ఉంటాయని చెప్పారు.

## రూ. 4. 61లక్షలు సీజ్

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 19:పట్టణంలోని కాంటా ఏరియాలో గురువారం వన్‌టౌన్ సీఐ ఆర్.బన్సీలాల్ ఆధ్వర్యంలో ఎస్ ఐలు ప్రవీణ్ కుమార్, విక్టర్‌ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా బెల్లంపల్లికి చెందిన వ్యాపారి లలిత్‌కుమార్ జవార్ వద్ద రూ. 4. 61 లక్షల నగదు పట్టుబడింది. నగదును సీజ్ చేసి ఎఫ్ఎస్టీ సభ్యులకు అప్పగించినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు.

## టీబీజీకేఎస్ కృషి ఫలితంగానే లాభాలవాటా

రెబ్బెన, అక్టోబర్ 19: సింగరేణిలో విధులు నిర్వహించే కార్మికులకు లాభాల వాటా టీబీజీకేఎస్ కృషి ఫలితమేనని ఆ యూనియన్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీబీజీకేఎస్ కృషి కారణంగానే లాభాల వాటాతో పాటు దసరా అడ్వాన్స్ డబ్బులు కూడా ఈ నెల 21వ తేదీన ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించినట్లు చెప్పారు. ఈ విషయంలో జాతీయ కార్మిక సంఘాలు రాజకీయం చేయడం సరికాదన్నారు. టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కవిత, అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యకు కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## వేతనం పెంచాలి

రెబ్బెన, అక్టోబర్ 19: బెల్లంపల్లి ఏరియాలో పని చేస్తున్న విద్యా వలంటీర్లకు గౌరవ వేతనం పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కోరారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో గురువారం ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతికి వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడారు. గౌరవ వేతనం రూ.26వేలకు పెంచి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యా వలంటీర్లు దుర్గం రమేశ్, స్వప్న, సింధూజ ఉన్నారు.

## అనుమానాస్పదస్థితిలో గిరిజనుడి మృతి

జన్నారం, అక్టోబర్ 19: మండలంలోని మొర్రిగూడ గ్రామానికి చెందిన అత్రం నగేష్ (28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మొర్రిగూడ(గోండుగూడకు) చెందిన అత్రం నగేశ్‌ను ఇందన్‌పెల్లికి చెందిన అత్తినేని వెంకటేశ్ తన పొలం లో నీరు పెట్టేందుకు బుధవారం ఉదయం బైక్ తీసుకెళ్లాడు. అదేరోజు సాయం త్రం నగేశ్ మృతదేహాన్ని ఆటోలో ఇంటికి తీసుకెళ్లాడు. నగేశ్ మృతిపై అనుమానాలున్నాయని భార్య గంగాజల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.